ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు రేపు ప్రారంభమవుతాయి. ప్రభుత్వం అనేక బిల్లులను ఈ సమావేశాల్లో ప్రవేశపెడుతుంది.

2. డీలిమిటేషన్ బిల్లుకి ఆమోదం లభించేలా పార్లమెంటు ఉభయసభల్లో తమకు తగు మెజారిటీ ఉందని ప్రభుత్వం ప్రకటించింది.

3. డ్రగ్స్ సమస్యపై పోరాటంలో ప్రజా భాగస్వామ్యం పేరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఈ రోజు మన్ కీ బాత్ ప్రసంగంలో చెప్పారు.

4. క్రిస్ట్ చర్చ్ క్రికెట్ టెస్ట్ లో ఈ ఈరోజు ఆట మూడో రోజు ముగిసే సరికి న్యూ జీలాండ్ 243 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

PARLIAMENT-SPECIAL SITTING

రేపటి నుండి ప్రారంభం కానున్న లోక్‌సభ ప్రత్యేక సమావేశాల్లో ప్రభుత్వం రాజ్యాంగ (132వ సవరణ) బిల్లు, 2026, నియోజకవర్గాల పునర్విభజన (రెండవ) బిల్లు, 2026 కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) రెండవ బిల్లు, 2026లను ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లులు చట్టరూపం దాల్చడం వల్ల 2029 లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు, అన్ని రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను 50 శాతం పెంచడానికి మార్గం సుగమం అవుతుంది. భారత రాజ్యాంగాన్ని మరింత సవరించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ 132వ సవరణ బిల్లు, 2026ను న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెడతారు. లోక్‌సభ, రాష్ట్రాల

శాసనసభలు కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల్లో మహిళలకు సీట్ల రిజర్వేషన్‌ను అమలు చేసే లక్ష్యంతో రూపొందించిన నియోజకవర్గాల పునర్విభజన రెండవ బిల్లు, 2026ను కూడా ఆయనే సభలో ప్రవేశపెట్టనున్నారు. కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వ చట్టం 1963, జాతీయ రాజధాని ప్రాంత ఢిల్లీ ప్రభుత్వ చట్టం 1991 జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019లను సవరించేందుకు ఉద్దేశించిన కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) రెండవ బిల్లు, 2026ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెడతారు. రేపటి నుండి ప్రారంభమయ్యే నాలుగు రోజుల లోక్‌సభ సమావేశాలు గురువారంతో ముగియనున్నాయి. మరోవైపు, రెండు రోజుల రాజ్యసభ సమావేశాలు డిసెంబర్ 2న ప్రారంభమవుతాయి.

NSD

GOVT-DELIMITATION BILL

రాజ్యాంగ 132వ సవరణ బిల్లు 2026 నియోజకవర్గాల పునర్విభజన రెండవ బిల్లు, 2026లను ఆమోదించడానికి పార్లమెంటులో తమకు మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మెజారిటీ మద్దతు ఉందని ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లులను ఆమోదించడానికి అధికార పక్షానికి 370 మందికి పైగా ఎంపీల మద్దతు ఉందని ప్రభుత్వ వర్గాలు సూచించాయి. ప్రస్తుతం లోక్‌సభలో 543 మంది సభ్యుల బలం ఉండగా, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందడానికి కనీసం 360 మంది ఎంపీల మద్దతు అవసరం. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందడానికి పార్లమెంటు ఉభయ సభలలో మూడింట రెండు వంతుల మెజారిటీ తప్పనిసరి. ప్రతిపాదిత చట్టం షెడ్యూల్డ్ కులాలు (SC) షెడ్యూల్డ్ తెగల (ST)కు రిజర్వ్ చేసిన సీట్లను 50 శాతం పెంచడానికి వీలు కల్పిస్తుందని ప్రభుత్వ వర్గాల తెలిపాయి. సీట్ల పంపిణీ విషయంలో పలు రాష్ట్రాలు, ముఖ్యంగా దక్షిణ భారత రాష్ట్రాలు వ్యక్తం చేసిన ఆందోళనలను ఈ కొత్త చట్టం పరిష్కరిస్తుందని ఆ వర్గాలు తెలిపాయి. రేపటి నుండి ప్రారంభం కానున్న లోక్‌సభ ప్రత్యేక సమావేశాల్లో ప్రభుత్వం రాజ్యాంగ (132వ సవరణ) బిల్లు, 2026, నియోజకవర్గాల పునర్విభజన (రెండవ) బిల్లు, 2026 కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) రెండవ బిల్లు, 2026లను ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లులు చట్టరూపం దాల్చడం వల్ల 2029 లోక్‌సభ ఎన్నికల్లో

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు, మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్యను 50 శాతం పెంచడానికి మార్గం సుగమం అవుతుంది. ప్రతిపాదిత చట్టం ప్రకారం, లోక్‌సభ సభ్యుల సంఖ్య ప్రస్తుతమున్న 543 సీట్ల నుండి 816కు పెరగనుంది. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నియోజకవర్గాల పునర్విభజన (రెండవ) బిల్లు ప్రతిపాదిస్తోంది. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ సీట్ల కేటాయింపు ప్రక్రియను ఈ కమిషన్ చేపడుతుంది. ఇందులో ఒక చైర్‌పర్సన్, ప్రధాన ఎన్నికల కమిషనర్ లేదా ఒక ఎన్నికల కమిషనర్, సంబంధిత రాష్ట్ర ఎన్నికల కమిషనర్, ఐదుగురు పార్లమెంటు సభ్యులు ఐదుగురు శాసనసభ సభ్యులు సభ్యులుగా ఉంటారు.

NSD

PM-PARLIAMENTARY PARTY

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని తన నివాసంలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక కమిటీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగినట్లు మోదీ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, జేపీ నడ్డా, అర్జున్ రామ్ మేఘ్వాల్‌లతో పాటు ఇతర సీనియర్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

NSD

MKB

మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమాజంలో చురుకైన భాగస్వామ్యం పెరుగుతోందని, 'నషా ముక్త్ యువ అభియాన్' కూడా పూర్తి స్థాయిలో కొనసాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పేర్కొన్నారు. ఆకాశవాణి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో తన ఆలోచనలను పంచుకున్న మోదీ, ఈరోజు ప్రపంచవ్యాప్తంగా భారత యువత ప్రతిభ గురించి విస్తృతంగా చర్చ జరుగుతోందని, వారు పెద్ద కలలు కంటూ వాటిని సాకారం చేసుకునేందుకు తమ పూర్తి శక్తితో కృషి చేస్తున్నారని అన్నారు. అయితే, మాదకద్రవ్యాల

వ్యసనం వారి ఆకాంక్షలకు పెద్ద సవాలుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'ఐగాట్ కర్మయోగి' డిజిటల్ ప్లాట్‌ఫామ్ గురించి ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఎంతో ఉత్సాహం చూపుతున్నారని మోదీ తెలిపారు. మరో డిజిటల్ వేదిక 'సంచార్ సాథీ' గురించి మాట్లాడుతూ, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందడంలో ఇది ఎంతో ఉపయోగపడుతోందని ఆయన వివరించారు.

S/B – PM MODI

ఈ పోర్టల్‌ను 30 కోట్ల మందికి పైగా సందర్శించారని, దీని యాప్‌ను దాదాపు మూడు కోట్ల సార్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని, ఈ వ్యవస్థ ద్వారా ఇప్పటివరకు 5,000 కోట్ల రూపాయలకు పైగా నష్టాలను నివారించగలిగామని ఆయన చెప్పారు. పాట్నాలోని బీహార్ మ్యూజియం ప్రపంచంలోని 100 అత్యుత్తమ మ్యూజియంల జాబితాలో 9వ స్థానాన్ని దక్కించుకుందని ప్రధాని తెలిపారు. ఈ జాబితాలో బీహార్ మ్యూజియం ఆసియాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. భారతీయ బెల్లం మాధుర్యం కొత్త మార్కెట్లకు చేరుతోందని మోదీ ప్రస్తావించారు. తమిళనాడులోని ఈరోడ్ నుండి సేంద్రియ తాటి బెల్లం మొదటిసారిగా యూరప్‌కు చేరుకుందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ వేదికపై భారతీయ చాక్లెట్ కూడా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకుంటోందని ఆయన అన్నారు.

S/B – PM MODI

ప్రతి నెలా ప్రజలు 'మన్ కీ బాత్'కు పంపే సందేశాలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అద్భుతమైన కార్యక్రమాల గురించి తెలుసుకునే అవకాశాన్ని తనకు కల్పిస్తున్నాయని ప్రధానమంత్రి అన్నారు.

NSD

IMD

అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. గురువారం వరకు కేరళ, మాహే, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి కారైకాల్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్

ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో రేపటి వరకు దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం వరకు పంజాబ్‌లో దట్టమైన నుండి అత్యంత దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉంది.

NSD

NETANYAHU-OPP LEADER

ఇజ్రాయెల్ లో అనిశ్చిత సాధారణ ఎన్నికల అనంతరం కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో, జాతీయ ఐక్యతా ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించేందుకు ఇజ్రాయెల్ ఆపద్ధర్మ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రతిపక్ష నేత గాడి ఐసెన్‌కోట్ ఈరోజు సమావేశమయ్యారు. తీవ్రంగా విడిపోయిన దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించాల్సిందిగా ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐసెన్‌కోట్‌కు బాధ్యతలు అప్పగించి సరిగ్గా మూడు వారాలు పూర్తయిన సందర్భంగా ఈ భేటీ జరిగింది. సాధ్యమయ్యే ఐక్యతా ఒప్పందంలో భాగంగా రొటేషన్ పద్ధతిలో తొలుత ఐసెన్‌కోట్ ప్రధానమంత్రిగా పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని నెతన్యాహు గత రాత్రి ప్రకటించడంతో ఈ చర్చలకు కొత్త ఊపు వచ్చింది. అక్టోబర్‌లో జరిగిన ఎన్నికల్లో ఐసెన్‌కోట్‌కు చెందిన మధ్యేతర 'యషార్' పార్టీ మరో మూడు యూదు ప్రతిపక్ష పార్టీలు కలిసి 48 సీట్లను గెలుచుకోగా, నెతన్యాహు కూటమి 53 సీట్లను కైవసం చేసుకుంది. 120 మంది సభ్యులున్న నెస్సెట్ (పార్లమెంటు)లో మెజారిటీకి అవసరమైన 61 సీట్లను ఏ పక్షం కూడా సాధించలేకపోయింది.

NSD

REV.BADMINTON-SYED MODI

బ్యాడ్మింటన్‌లో, లక్నోలో జరుగుతున్న సయ్యద్ మోదీ ఇండియా ఇంటర్నేషనల్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ ఫైనల్‌లో భారత యువ సంచలనం తన్వి శర్మ, థాయ్‌లాండ్‌కు చెందిన నాలుగో సీడ్ సుపనిదా కటెథాంగ్ తలపడుతున్నారు. నిన్న జరిగిన పూర్తిగా భారతీయ క్రీడాకారిణుల మధ్య సాగిన సెమీఫైనల్‌లో 17 ఏళ్ల తన్వి తన దేశానికే చెందిన ఉన్నతి హుడాను 11-21, 21-10, 21-13 తేడాతో ఓడించి ఫైనల్‌లోకి దూసుకెళ్లింది.

NSD

IND vs NZ - DAY 3 END

భారత్‌తో క్రైస్ట్‌చర్చ్‌లో జరుగుతున్న రెండో టెస్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య న్యూజిలాండ్ తన రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 133 పరుగులు చేసి, తమ ఆధిక్యాన్ని 243 పరుగులకు పెంచుకుందిఅంతకుముందు, రెండో సెషన్‌లో భారత్ 246 పరుగులకు ఆలౌటైంది. మూడో రోజు భారత్ పోరాటానికి ధ్రువ్ జురెల్ 170 బంతుల్లో 88 పరుగుల పోరాటపటిమతో కూడిన ఇన్నింగ్స్‌తో నాయకత్వం వహించాడు.

NSD

PARLIAMENT-SPECIAL SITTING

The government will introduce the Constitution (One Hundred and Thirty-Second Amendment) Bill, 2026, the Delimitation (Second) Bill, 2026, and the Union Territories Laws (Amendment) Second Bill, 2026, during the special sitting of the Lok Sabha beginning tomorrow. The enactment of these bills will pave the way for a 50 per cent increase in the number of seats across all states, along with 33 per cent reservation for women in the 2029 Lok Sabha elections. Law and Justice Minister Arjun Ram Meghwal will move the Constitution (One Hundred and Thirty-Second Amendment) Bill, 2026, to further amend the Constitution of India. He will also move the Delimitation (Second) Bill, 2026, which aims to give effect to the reservation of seats for women in the Lok Sabha and the Legislative Assemblies of states and Union Territories. Home Minister Amit Shah will move the Union Territories Laws (Amendment) Second Bill, 2026, which seeks to amend the Government of Union Territories Act, 1963, the Government of National Capital Territory of Delhi Act, 1991, and the Jammu and Kashmir Reorganisation Act, 2019. The four-day sitting of the Lok Sabha, which begins tomorrow, will conclude on Thursday. Meanwhile, the two-day sitting of the Rajya Sabha will commence on the 2nd of December.

GOVT-DELIMITATION BILL

The government has claimed that it has the support of more than a two-thirds majority in Parliament to pass the Constitution (One Hundred and Thirty-Second Amendment) Bill, 2026, and the Delimitation (Second) Bill, 2026. Government sources indicated that the ruling dispensation has the support of more than 370 MPs to pass the bills. The Lok Sabha currently has a sanctioned strength of 543 members, and the Constitution Amendment Bill will require the support of at least 360 MPs to secure passage. A two-thirds majority in both Houses of Parliament is mandatory for the passage of a Constitution Amendment Bill. According to sources, the proposed legislation will provide for a 50 per cent increase in seats reserved for Scheduled Castes and Scheduled Tribes. Sources said the fresh legislation addresses concerns raised by several states, particularly those in southern India, regarding the distribution of seats. The government will introduce the Constitution (One Hundred and Thirty-Second Amendment) Bill, 2026, the Delimitation (Second) Bill, 2026, and the Union Territories Laws (Amendment) Second Bill, 2026, during the special sitting of the Lok Sabha beginning tomorrow. The enactment of these bills will pave the way for a 50 per cent increase in the total number of Lok Sabha seats, as well as 33 per cent reservation for women in the 2029 Lok Sabha elections. Under the proposed legislation, the strength of the Lok Sabha is set to increase from the existing 543 seats to 816. The Delimitation (Second) Bill proposes the constitution of a Delimitation Commission following the commencement of the legislation. The Commission will undertake the exercise of readjusting constituencies and allocating seats. It will comprise a chairperson, the Chief Election Commissioner or an Election Commissioner, the State Election Commissioner of the respective state, five Members of Parliament and five Members of the Legislative Assembly.

PM-PARLIAMENTARY PARTY

Prime Minister Narendra Modi today held a meeting with the BJP Parliamentary Party Executive Committee at his residence in New Delhi. In a social media post, Mr. Modi said, he had productive discussions on various subjects during the meeting. BJP National President Nitin Nabin, Union Ministers Amit Shah, Rajnath Singh, Kiren Rijiju, J. P. Nadda and

Arjun Ram Meghwal, along with other senior party leaders, were also present on the occasion.

MKB

Prime Minister Narendra Modi today highlighted that society's active engagement against drug abuse is growing across the country, and the Nasha Mukt Yuva Abhiyan is also going on in full swing. Sharing his thoughts in the Mann Ki Baat programme on Akashvani, Mr Modi said that the talent of India's youth is majorly being discussed across the globe today and they are dreaming big and working with all their might to turn those dreams into reality. He said, however, that drug addiction has emerged as a major challenge to their aspirations. Mentioning the digital platform iGOT Karmayogi, Mr Modi said, lakhs of government employees across the country are showing great enthusiasm for learning something new. Speaking about another digital platform, Sanchar Sathi, Mr Modi informed that it has been useful in recovering lost mobile phones. (Bite) He said, 'the portal has got over 30 crore visits, and its app has been downloaded about three crore times. Through this system, potential losses amounting to over 5,000 crore rupees have been prevented so far. The Prime Minister said, the Bihar Museum in Patna has secured the 9th position on a list of the world's 100 best museums. He said, in this list, the Bihar Museum stands first in Asia. Mr Modi highlighted that the sweetness of Indian jaggery is reaching new markets. He said organic palmyra jaggery from Erode, Tamil Nadu, has reached Europe for the first time. He said Indian chocolate is also carving out a distinct identity on the global stage. (Bite)The Prime Minister said, the messages people send every month to Mann Ki Baat provide him with the opportunity to learn about the remarkable initiatives taking place across various parts of the country.

IMD

The India Meteorological Department (IMD) has forecast thunderstorms accompanied with lightning and gusty winds over Andaman and Nicobar Islands for the day. Meanwhile, thunderstorms accompanied with lightning are likely to prevail over Kerala, Mahe, Lakshadweep, Tamil Nadu, Puducherry and Karaikal till Thursday. The Met Department has predicted

dense fog over Haryana, Chandigarh, Delhi, Himachal Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Odisha and Uttar Pradesh till tomorrow. According to IMD, Punjab is expected to witness dense to very dense fog till Tuesday.

NETANYAHU-OPP LEADER

Israel's caretaker Prime Minister Benjamin Netanyahu and opposition leader Gadi Eisenkot met today to discuss the formation of a national unity government amid continued political uncertainty following the inconclusive general elections. The meeting comes exactly three weeks after Israel's President tasked Eisenkot with attempting to form a government for the deeply divided country. The talks have gained fresh momentum after Netanyahu announced last night that he was willing to allow Eisenkot to serve as Prime Minister first under a rotation arrangement as part of a possible unity deal. In the October elections, Eisenkot's centrist Yashar party and three other Jewish opposition parties secured 48 seats, while Netanyahu's bloc won 53 seats. Neither side managed to secure the 61 seats required for a majority in the 120-member Knesset. Meanwhile, two Arab-led alliances, the United Arab List and the Joint List, together won 19 seats, marking an unprecedented electoral performance following a surge in voter turnout among Arab citizens.

REV.BADMINTON-SYED MODI

In Badminton, the women's singles final of Syed Modi India International tournament between teenage sensation Tanvi Sharma and Thailand's fourth seed, Supanida Katethong is underway in Lucknow. The 17-year-old Tanvi stormed into the final after defeating compatriot Unnati Hooda 11-21, 21-10, 21-13 in an all-Indian semifinal yesterday. Meanwhile, the Indian pair of Treesa Jolly and Gayatri Gopichand finished runners-up in the women's doubles event. The top-seeded Indian pair went down against Indonesia's R.K. Nastine and I.S. Meida Jolly,24-22, 12-21, 19-21 in the final.

IND vs NZ - DAY 3 END

In Cricket, Host New Zealand extended their lead to 243 runs as they reached 133 for three in their second innings at stumps on day three of the second Test against India in Christchurch today. Opener Devon Conway made a 97-ball 51 while Indian pace spearhead Jasprit Bumrah took two wickets. Rachin Ravindra was batting on 46 runs with Daryl Mitchell on 5 when play ended. Earlier in the day, India were all out for 246 in the second session. Dhruv Jurel led India's fightback on day three with a gritty 88 off 170 balls.